క్లుప్తంగా

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు

నాగోలు: లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఐదు రోజులు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పప్పుల సుధాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా వేర్‌హౌస్ అసోసియేట్ శిక్షణతో పాటు సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ నేర్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం అభ్యర్థులకు వేర్‌హౌస్‌కు సంబంధించిన మల్టీ నేషనల్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తిగల వారు ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలోని లైఫ్ ఫౌండేషన్ కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చన్నారు. కనీస విద్యార్హత పదో తరగతి పాస్ నుంచి డిగ్రీ పాస్/ఫెయిల్ వరకు, 18 ఏళ్ల నుంచి 39 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నం.9949614348 సంప్రదించాలని కోరారు.

కూరగాయల ధరలు


వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 75, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 85, కాకర 45, బీర 18–35, క్యాబేజీ 13, ఫ్రెంచి బీన్స్ 85, క్యారెట్ 47, దొండ 21–28, చిక్కుడు 55–75, గోకర 28, బీట్‌రూట్ 25, క్యాప్సికం 75, ఆలు 21, దోస 21, సొర 13, పొట్ల 18, ఉల్లిగడ్డ 22, చామగడ్డ 38. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

వినియోగదారుల ఫోరం కన్వీనర్‌గా భూపాల్‌రెడ్డి


భూపాల్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న ఫోరం నాయకులు

నాగోలు: తెలంగాణ వినియోగదారుల ఫోరం ఎల్‌బీనగర్ నియోజకవర్గ కన్వీనర్‌గా కొత్తపేటకు చెందిన పగిళ్ల భూపాల్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఫోరం జాతీయ కన్వీనర్ సింపుల్ రాథోడ్, రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్, అధికార ప్రతినిధి కొత్వాల్ దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌లు భూపాల్ రెడ్డిని కన్వీనర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రజలందరూ ఉపయోగించుకునేలా అవగాహన కల్పిస్తానన్నారు. నాయకులు భరత్ రాజ్, యాదయ్యగౌడ్, రామ్మోహన్ స్వామి, దిలీప్‌కుమార్, శ్రీధర్, ప్రశాంత్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి



హస్తినాపురం: యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో తమ కాళ్లపై తాము ఎదగాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాతానాయక్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న అన్నారు. బుధవారం సాగర్‌రహదారిపై ఓంకార్‌నగర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరాఘవేంద్ర ఉడిపి హోటల్‌ను వారు ప్రారంభించారు. నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్, హోటల్ నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి, అరవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ లేదు.. ప్రాక్టీస్ ఎలా?

- నాగోలు పరిధిలో ఆట స్థలాల కరువు
- ఆటలాడేందుకు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి
- క్రీడల్లో వెనుకబడుతున్న యువత
- మినీ స్టేడియం ఏర్పాటుకు స్థానికుల డిమాండ్


ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థుల రన్నింగ్

నాగోలు: రోజు రోజుకూ అభివృద్ధి చెందుతున్న నాగోలు డివిజన్‌లో ఆట స్థలాలు లేక విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్రికెట్, రన్నింగ్‌తో పాటు పోలీస్, ఆర్మీ వంటి ఉద్యోగ సాధనకు అవసరమైన ఫిజికల్ ఫిట్‌నెస్ అంశాల్లో సాధన కోసం స్థానికంగా గ్రౌండ్స్ అందుబాటులో లేకపోవడంతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్, లేదా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియానికి ఎన్నో వ్యయప్రయాసలు కోర్చి వెళ్లాలి వస్తోంది. అక్కడికి వెళ్లలేని వారు కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్మశానవాటికల పక్కనున్న రోడ్డుపై రన్నింగ్, వాకింగ్ చేస్తున్నారు.

- నాగోలు డివిజన్ పరిసరాల్లో సరైన గ్రౌండ్ లేక యువత, విద్యార్థులు పడుతున్న అవస్థలను గుర్తించిన దాదాపు 30 కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ కాలనీలకు కేంద్ర బిందువుగా ఉండే జైపురికాలనీ పరిసరాల్లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.
- ఇప్పటికే ఆయా కాలనీల ప్రతినిధులు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులను కలిసి స్టేడియం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు.
- లక్ష్మణ్‌గౌడ్ అనే స్థానికుడితో కలిసి మరికొందరు జైపురికాలనీ స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేశారు.
- ఇక్కడ వేసవి కాలంలో విద్యార్థులకు 37 రోజులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, కర్ర సాము, సూర్య నమస్కారాలు, క్రికెట్ తదితర క్రీడల్లో విద్యార్థులకు ఉచితంగా నేర్పిస్తున్నారు.
- లక్ష్మణ్‌గౌడ్ వద్ద ఉచితంగా కోచింగ్ తీసుకుని అనేక మంది పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.
- అయితే, సరైన ఆట స్థలాలు, స్టేడియం అందుబాటులో లేక పోవడంతో స్థానిక ప్రభుత్వం పాఠశాల గ్రౌండ్, దూరంగా ఉన్న ఫతుల్లాగూడ వద్ద ముక్తిఘాట్ శ్మశానవాటిక పక్కనున్న రోడ్డుపై రన్నింగ్, వాకింగ్ చేస్తున్నారు.
- తమ చిన్నారులు క్రీడల్లో రాణించేందుకు జైపురి కాలనీ సమీపంలో హెచ్ఎండీఏకు కేటాయించిన 5 ఎకరాల స్థలంలో మినీ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



తమకు స్టేడియం ఏర్పాటు చేయాలని వేడుకుంటున్న విద్యార్థులు

మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి



స్టేడియం ఏర్పాటు జైపురికాలనీ పరిసర ప్రాంతంలో క్రీడల కోసం సరైన ఆట స్థలాలు లేవు. ఇతర ప్రాంతాలకు వెళ్లి నేర్చుకునే పరిస్థితి ఉంది. ఈ ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటుంది. మరిన్ని క్రీడలు నేర్చుకోవచ్చు.

–అక్షర, కర్రసాము నేర్చుకుంటున్న విద్యార్థిని

రోడ్లపై ఆటలాడాల్సి వస్తోంది



నాగోలు ప్రాంతంలో ఆట స్థలాలు లేక పోవడంతో రోడ్లు వెంబడి, మట్టిలో ఆటలు, ఫిజికల్ ఫిట్‌నెస్ నేర్చుకోవాల్సిన దుస్థితి ఉంది. ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఉన్నాయి.

–దిపు, విద్యార్థి

ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది



నాగోలు డివిజన్ పరిధిలోని జైపురికాలనీ పరిసర ప్రాంతాలలో సరైన ఆట స్థలాలు లేక విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నాగోలు డివిజన్ పరిధిలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి.

–లక్ష్మణ్‌గౌడ్, కోచ్

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, పలు మరమ్మతు పనుల కారణంగా గురువారం ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈ హన్మంత్‌రావు తెలిపారు.

- **ఉదయం 8 నుంచి 11 గంటల వరకు....** మీటర్ సీల్ ఆఫీస్, సింగరేణి పార్క్, ఆదర్శ్‌నగర్ నాలా, సరస్వతి శిశుమందిర్, సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాలు.
- **ఉదయం 11 నుంచి ఒంటి గంటవరకు ....** సైదాబాద్ 2ఆర్‌టీ మెయిన్ రోడ్, వెంగళ్‌రావ్ పీటీ, సైదాబాద్, రామాలయం, ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, లక్ష్మీనగర్ సాయిబాబా టెంపుల్ పరిసర ప్రాంతాలు.
- **ఉదయం 10 నుంచి 12 గంటల వరకు....** నూర్‌ఖాన్ బజార్, యునైటెడ్ బేకరీ, నూర్ కేఫ్, కోమట్‌వాడి, దారుషఫా చమన్, హుస్సేనీ మొహల్లా, గోల్‌కబర్, లాల్ మిట్టీ దర్గా పరిసర ప్రాంతాలు.
- **మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు...** ముస్తాఫా హాస్పిటల్, ఎస్‌డీఎం స్కూల్, గోల్‌కబర్ పరిసర ప్రాంతాలు.
- **మధ్యాహ్నం 2 నుంచి సా.4 గంటల వరకు..** ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్ కాలనీ, న్యూహనుమాన్ టెంపుల్, భవానీనగర్, ద్వారకాపురి, ప్రతాప్‌నగర్, భాష్యం స్కూల్ పరిసర ప్రాంతాలు.
- **మధ్యాహ్నం 3 నుంచి సా. 5 గంటల వరకు...** వెంకటాద్రినగర్, ఎస్‌బీహెచ్, ఆస్మాన్‌ఘడ్, భూలక్ష్మీనగర్ పరిసర ప్రాంతాలలో కరెంట్ ఉండదని డీఈ తెలిపారు.

రత్నానగర్‌లో కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి


రత్నానగర్‌లో నీరు కలుషితమవుతున్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

నాగోలు: కొత్తపేట డివిజన్ రత్నానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ జలమండలి అధికారులకు సూచించారు. రత్నానగర్‌లో గత 15 రోజులుగా డ్రైనేజీ నీళ్లు మంచినీటిలో కలుస్తుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ అధ్యక్షుడు ఇచ్చిన సమాచారంతో బుధవారం కార్పొరేటర్ పవన్ కుమార్ కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు.అక్కడి నుంచే ఆయన సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఎన్నో రోజులుగా డ్రైనేజీ నీళ్లు తాగునీటిలో కలుస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైప్‌లైన్లకు వెంటనే మరమ్మతు చేసి నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. అవసరమైతే పైప్‌లైన్‌ను మార్చాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే కాలనీవాసులతో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. రత్నానగర్‌లోని సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంగ్రామ్ , లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్య సాధనే బీసీ ప్లీనరీ ధ్యేయం


ప్లీనరీ వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కనకాల శ్యామ్ కురుమ

సైదాబాద్: బహుజన రాజ్యం సాధించడానికే బీసీ రాజకీయ ప్లీనరీ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ అన్నారు. బుధవారం ఆయన పలువురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులతో కలిసి ఆస్మాన్‌ఘడ్ చౌరస్తా వద్ద బీసీ రాజకీయ ప్లీనరీ వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 15న ఎల్‌బీనగర్ కేబీఆర్ హాల్‌లో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయన్నారు. బీసీలు ఆశించే స్థాయి నుంచి రాజకీయంగా శాసించే స్థాయికి ఎదగటానికి ఈ ప్లీనరీ దోహదపడుతుందన్నారు. ఈ సమావేశాన్ని వేదికగా చేసుకొని బీసీలు ఐక్యంగా రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక చేస్తామన్నారు. నాయకులు లక్ష్మణ్ ఠాకూర్, గడ్డం నందు, ఫణిగౌడ్, నవీన్‌కుమార్, రమేష్ మాదిగ పాల్గొన్నారు.

బాక్స్ డ్రెయిన్ పనులు వేగంగా పూర్తి చేయండి: ఎమ్మెల్యే


సరస్వతీనగర్‌లో బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: బాక్స్ డ్రెయిన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ సరస్వతీ కాలనీలో నిర్మిస్తున్న బాక్స్ డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్ద చెరువు నుంచి బీరప్ప గుడి నుంచి వచ్చే వరద నీరు సరస్వతీనగర్ నుంచి నాగోలు చేరుతుందని అన్నారు. డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తయితే కాలనీ వాసులకు వరద ముంపు నుంచి విముక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, కాలనీ వాసులు పాండుగౌడ్, వేమరెడ్డి, వెంకన్న, రామచారి, జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

నాలుగేళ్ల బాలిక అదృశ్యం

సైదాబాద్: ఇంటి ముందు ఆడుకుంటున్న బాలిక కనిపించకుండా పోయిన ఘటన సైదాబాద్ పీఎస్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఖాజాబాగ్‌లో నివసించే ఉపాధ్యాయుడు మహ్మద్ వాసీంకు ఇద్దరు సంతానం. మంగళవారం సాయంత్రం 4 గంటలకు తమ ఇంటి ముందు పక్కింటి పిల్లలతో కలిసి ఆడుకునేందుకు వెళ్లారు.కాగా, సాయంత్రం 4.30కి తల్లి వెళ్లి చూడగా కూతురు అయేషా (4) కనిపించలేదు. అక్కడ ఆడుకుంటున్న ఇతర పిల్లలను అడిగితే తమకు తెలియదని చెప్పారు. వెంటనే చుట్టుపక్కల గాలించినా పాప ఆచూకీ తెలియరాలేదు. దీంతో వారు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం


బంద్ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

నాగోలు: రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీ నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ఎల్బీనగర్ నియోజకవర్గంలో విజయవంతమైంది. విద్యార్థి సంఘాల నాయకులు అన్ని విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార కాంత్రికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలో బుక్స్, యూనిఫారం, ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. సరైన భవనాలు లేని పాఠశాలలకు కూడా కొందరు అధికారులు అనుమతులు ఇస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీటెక్‌లో ప్రవేశానికి కొన్ని కళాశాలలు విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు దండుకుంటున్నా అడ్డుకొనే అధికారులు లేకుండాపోయారన్నారు. ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రతి నియోజక వర్గంలో ప్రభుత్వం ఒక ఇంటర్ , డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినోద్, నాయకులు సతీష్, రాజేష్, శివాజీ, అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్ఐలో ఘనంగా బోనాలు



మన్సూరాబాద్: జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ)లోని కట్టమైసమ్మ ఆలయంలో బుధవారం బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఇన్‌చార్జ్ ఏడీజీ ఆర్‌పీనగర్, జీఎస్ఐ ఎస్టీ, ఎస్సీ, ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఆదర్ల మహేశ్, కార్యదర్శి మధిర సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జీఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మిషన్ ఫైవ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ హర్మోహన్ మిశ్ర , జాయింట్ డైరెక్టర్ తారకేశ్వరరావు, కాబిరాజ్ సేఠీ, చేకూరేశ్వర్, ఆనంద్‌కుమార్, మేఘరాజ్, దయానంద్ పాల్గొన్నారు.

సత్యాగ్రహ దీక్షకు మహేశ్వరం నాయకులు


దీక్షలో పాల్గొన్న దేప భాస్కర్‌రెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్: కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి ఆరోపించారు. రాహుల్‌గాంధీపై కక్ష సాధింపునకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు హైదరాబాద్ గాంధీభవన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం ముందు బుధవారం నిర్వహించిన సత్యాగ్రహ మౌన దీక్షకు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌కే పురం డివిజన్ నుంచి భారీ సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తలాటి రమేష్ నేత గట్ల రవీందర్, మహేందర్, రాజు నాయక్, అక్బర్, పగడాల శ్రీశైలం, కల్యాణ్ యాదవ్, శ్రావణ్ కురుమ, భాస్కర్ నాయక్,శ్రీధర్, కష్ణ, డల్లి, పింటు, నాభి, హరి తదితరులు పాల్గొన్నారు..

HIGH COURT FOR THE STATE OF TELANGANA: AT: HYDERABAD
C.C.C.A.NO: 21 OF 2023
Between:
Sri. K. Nageshwara Rao — Appellant
AND
Sri.M.Venkata Ramana — Respondent
To
Sri. M.Venkata Ramana S/o. M.Manohar, R/o. H.No.16-11-405/77 & 78, Flat No.104, Sai Mithra Apartments, S.B.I. Colony, Moosarambagh, Hyderabad
Take notice that the Appellant Viz., Sri.K.Nageshwara Rao has filed Appeal vide CCCA. No.21 of 2023 before the Hon'ble High Court at Hyderabad, questioning the Judgment and Decree dated. 28-09-2022 passed in O.S.No.631/2015 on the file of the XI Addl. Chief Judge, City Civil Court, Hyderabad, arraying you as Respondent. The Appellant also filed I.A.No.1 of 2023 for condonation of delay and I.A.No.2 of 2023 for Stay of Operation of the Judgment and Decree and the said Appeal vide CCCA.No.21 of 2023 is posted to 09-08-2023 for your appearance at 10.30 A.M. either in person or through Advocate, before the Hon'ble High Court for the State of Telangana, at Hyderabad, failing which the matter will be decided in your absence.
Sd/- AEQUITASJURIS LAW FIRM
M.Mehboob Ali, ADVOCATE
6-3-596/50, Venkataramana Colony, Khairatabad, Hyderabad-500004

ఉచిత కరెంట్ పథకం తెచ్చిందే కాంగ్రెస్

నిరసనలు.. దిష్టిబొమ్మల దహనాలు


ఆటోనగర్ వద్ద యువజన కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో


సైదాబాద్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నాగోలు: దేశంలో మొట్ట మొదటిగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్‌ను ప్రవేశపెట్టిందని టీపీసీసీ అధికార ప్రతినిధి సుధీర్ రెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పార్టీ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఎల్‌బీనగర్‌లోని పలు ప్రాంతాల్లో నిరసన వ్యక్తం చేశారు. మోహన్‌నగర్ సబ్ స్టేషన్ దగ్గర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు కిషోర్ గౌడ్, మంజులా రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నర్సింహ యాదవ్, వేణు యాదవ్, జైపాల్ రెడ్డి, షరీఫ్, శ్రీను, కృష్ణారెడ్డి, నారాయణ, సూర్య పాల్గొన్నారు.

సైదాబాద్‌లో.... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ సైదాబాద్ ఏసీపీ కార్యాలయం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. గ్రేటర్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ అర్షాద్ షేక్, అన్నారు. నాయకులు గంట్ల కృష్ణ, చక్రపాణి, కావేటి రవి, తన్నీరు రామారావు, కిషన్‌సింగ్ పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో... మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యాంచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆటోనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి, సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. గజ్జి శ్రీనివాస్ యాదవ్, శివకుమార్‌చ కల్యాణ్, భార్గవ్, రాజశేఖర్, గోపి, హనుమంత్ పాల్గొన్నారు.


మోహన్‌నగర్‌లో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి: బీఆర్ఎస్


సైదాబాద్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులు


ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సైదాబాద్: అమెరికాలో జరిగిన ఎన్ఆర్ఐల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులను కించపర్చేలా ఉచిత విద్యుత్ పథకంపై తప్పుడు వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదన్న ఆయన వెంటనే తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన దిష్టిబొమ్మలను దహనం చేశారు. తెలంగాణ రైతుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు నిర్మించి, రైతులకు రైతుబంధు అందిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతుండగా, కాంగ్రెస్ నాయకులు ఓర్చుకోలే రైతులకు నష్టం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

- సైదాబాద్‌లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పగిళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ ప్రధానకార్యదర్శి లక్ష్మణ్‌సింగ్ ఠాకూర్, ఫైబర్‌టెల్ రాజు, గడ్డం నందు, కిషోర్, బాలకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో... ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో నిర్వహించిన నిరసన ప్రదర్శనలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, భవాని ప్రవీణ్, సాగర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు ఈశ్వరమ్మయాదవ్, కుంట్లూర్ వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడలో... మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్ ఎంఎస్ఆర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, నర్రె శ్రీనివాస్, తిలక్‌రావు పాల్గొన్నారు.


ఎల్బీనగర్ ఎంఎస్ఆర్ చౌరస్తాలో...

నిధుల ఖర్చు తప్ప.. అభివృద్ధి లేదు: సామ


ఇంటింటికీ కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి

ఎల్‌బీనగర్: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, నిధుల ఖర్చు తప్ప అభివృద్ధి జాడ కనిపించడం లేదని రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆరోపించారు. ఇంటింటికీ బీజేపీ ప్రచారంలో భాగంగా బుధవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేజ్ 1, 2, మెడికల్ అండ్ హెల్త్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరద ముంపు సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారని ఆరోపించారు. నాలాలు నిర్మించని ఫలితం [illegible] వర్షాలకే ఇళ్లలోకి నీరు చేరుతోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టాలని కోరారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
మెట్టుగడ్డ బ్రాంచ్ : మహబూబ్‌నగర్ రీజియన్
ఫోన్: 08542 - 272670
Email: ubin0612161@unionbankofindia.bank
Ref : 12161/ Date:10-07-2023
అనుబంధం-IV-A (రూల్ 8 (6)కు నిబంధన చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన
1. [illegible] ..., నం.సం.2-68/14, ... రంగారెడ్డి జిల్లా-500055.
2. [illegible] ... -506122.
3. [illegible] ... -509120
4. [illegible] ... -506122.
5. [illegible]
6. [illegible] ... నం.సం.77-128-వి-4-1, [illegible]
7. [illegible] ... ఫ్లాట్ నం.201, ... సర్వే నం.78/1 మరియు 78/2, [illegible]
8. [illegible] ... ఇం.నం.1-10-140/2, [illegible]
9. [illegible] ... ఇం.నం.16-28/2, ఫ్లాట్ నం.72, సర్వే నం.711, [illegible] రంగారెడ్డి జిల్లా.
10. [illegible] ... ఇం.నం.24-95/2, ఫ్లాట్ నం.7 మరియు 8 పార్ట్, సర్వే నం.550, [illegible] రంగారెడ్డి జిల్లా. [illegible] 10.07.2023 నాటికి బకాయి ఉన్న రూ.3,65,01,951/- [illegible] www.mstcecommerce.com ద్వారా 27-07-2023న [illegible]
రిజర్వు ధర రూ. 19.24 లక్షలు [illegible] 10% బయానా రూ. 1,92,400/-
ఆస్తి వివరాలు :
[illegible] 133.00 చ.గజాల విస్తీర్ణంతో రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మం., ... నాగోల్ గ్రా., ... ప్లాట్ నం. 4, సర్వే నం.87/2, ప్లాట్ నం. 52, నం.2-6-486/7/1 [illegible] ... నం.51.
[illegible]
తేది: 10.07.2023 స్థలం: మహబూబ్‌నగర్ — అధీకృత అధికారి

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9666021515 9912220363
9505507616 9912220365